

2లో

## అట్టహాసంగా జననేత జగనన్న జన్మదిన వేడుకలు

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 22 ఆదివారం సంపుటి : 28 సంచిక : 300

# రెవెన్యూ సదస్సులతోనే

## భూ సమస్యల కు సత్వర పరిష్కారం

### - మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి



అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 21):

రెవెన్యూ సదస్సులతోనే స్వత్వర భూ సమస్యల పరిష్కారం అవుతాయని రాష్ట్ర మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం కొనకనమిట్ల మండలంలోని సిద్దవరం గ్రామంలో, అనంతరం పొదిలి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి స్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర 2లో

## మార్కాపురంలో అట్టహాసంగా జగనన్న జన్మదిన వేడుకలు



పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు అన్నా,జంకె

అగ్ని న్యూస్, మార్కాపురం (డిసెంబర్ 21):

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 52 వ జన్మదిన వేడుకలు శనివారం మార్కాపురం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే,పార్టీ సమన్వయకర్త అన్నా రాంబాబు ఆధ్వర్యంలో వైకాపా శ్రేణులు స్థానిక గడియారం స్తంభం కూడలిలో, తూర్పు వీధిలో ఉన్న డా.వైఎస్ ఆర్ విగ్రహాల కు పూల మాలలు సమర్పించి నివాళులు అర్పించారు. రెండు చోట్లా భారీ కేకు లను కట్ చేసి జగన్మోహన్ రెడ్డి కి జేజేలు పలుకుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సంక్షేమం,అభివృద్ధిని రుచిచూపిన జగన్మోహన్ రెడ్డి వందేళ్ళు వర్ధిల్లాలని అభిలషించారు. కార్యక్రమంలో పాల్గొన్న మార్కాపురం మాజి శాసన సభ్యులు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల కోసం పని చేసిన ముఖ్యమంత్రి జగన్ అని 2లో

## మాట తప్పే రకం కాదు

# మన జగనన్న

### - ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

### - ఘనంగా పుట్టినరోజు వేడుకలు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం,(డిసెంబర్ 21):

రాజకీయాలలో నైతిక విలువలు ఉండాలని, ఒక మాట చెప్పామంటే దానికి అనుగుణంగా బాధ్యతలు చేపట్టాలని మాట తప్పే నాయకుడు మన జగనన్న మాత్రం కాదని భవిష్యత్తు మనదే అంటూ ఆదిశగా అడుగులు వేద్దామని ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు. నియోజకవర్గం లో ఎన్నడు ఏనాడు లేని విధంగా మాజీ ముఖ్యమంత్రి జగనన్న జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో పలువురు వస్తుంటారు పోతుంటారు కాని రాజకీయాలు ఉన్నంతకాలం జగనన్న పేరు చరిత్రలో నిలుస్తుంది అన్నారు. 150 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్‌ను కూకటి వేళ్లతో పెకలించిన ఘనత జగనన్నకు మాత్రమే దక్కుతుందన్నారు. అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్ర ప్రజల కోసం తిరుగులేని సంక్షేమ పథకాలను అమలు చేసి వాటిని సక్రమంగా నేరుగా అర్హులకు అందజేసి సంక్షేమ పథకాల సృష్టికర్తగా దేశంలోనే పేరు సంపాదించుకున్న ఏకైక నాయకుడు మన జగనన్న మాత్రమే అన్నారు. పాపం ప్రస్తుతం అనేక రకాలుగా అధికారం చేపట్టి ఎన్నికల అనంతరం హామీలను తూచ్ అంటూ వాటిని విస్మరించిన ఏకైక గొప్ప ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే గుండె ధైర్యం కలిగిన జగనన్నకు మాత్రమే సాధ్యమన్నారు. కానీ ఎన్నికల సమయంలో అమలు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారి పీఠం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఏనాడో మర్చిపోయిందన్నారు. అలాగే ప్రతీకార ప్రభుత్వంగా కూటమి 2లో

## అట్టహాసంగా జననేత జగనన్న జన్మదిన వేడుకలు

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్, గిద్దలూరు (డిసెంబర్ 21):గిద్దలూరు నియోజక వర్గంలో పార్టీ ఇన్చార్జ్ కేపీ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో, మాజీ ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా స్వర్గీయ వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, జగనన్న నిండు నూరేళ్ళు చల్లంగా ఉండాలని ఆకాంక్షిస్తూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ పేదోడి ప్రతి గుండెని సంక్షేమ పథకాలతో తాకి. ఏపీని అభివృద్ధి పథాన నడిపిన జననేత జగనన్న జన్మదిన వేడుకలు గిద్దలూరు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉంది అని అన్నారు. 2019 -2024 మధ్య కాలంలో జరిగిన జగన్ పాలనలో విప్లవాత్మక మార్పులకు వేదిక అయి, సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెట్టిందని నాగార్జున రెడ్డి అన్నారు. జగన్ మొదటి నుంచీ ప్రజలతోనే మమేకమయ్యారన్నారు.ఆయన పాదయాత్ర చేస్తే పల్లె, పట్టణం అనే తేడా లేకుండా కాలు కదిపాయని ఆయన గుర్తు చేశారు.దేశ చరిత్ర లో ఎన్నడూ లేనివిధంగా అక్క చెల్లెమ్మలకు వివిధ సంక్షేమ ,అభివృద్ధి పథకాల ద్వారా రూ 2,83,866 కోట్ల నిధులను అందించిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు కార్యక్రమంలో నాయకులు నెమలిదిన్నె చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులతోనే భూ సమస్యల కు సత్వర పరిష్కారం

మొదటి పేజీ తరువాయి

కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ లో దాదాపు 70 శాతం కు పైగా భూ సమస్యల పైన అర్జీలు వస్తున్నాయని అది గుర్తించిన సిఎం నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ బాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రతి గ్రామంలో రెవిన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలు పరిష్కారం చూపించాలని ఆదేశించారని గుర్తు చేశారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు పూర్తయిందని, అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి ఆ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారని, కానీ యుద్ధ ప్రాతిపదికన పనులు ఇప్పటినుండి చేపడితేనే రెండు సంవత్సరాల కాలం పడుతుందని చెప్పారు. గత ప్రభుత్వంలో ఈ ప్రాంత ప్రజలను మోసం చేయడానికి వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారని ఎద్దేవ చేశారు. ఇక పొదిలి లో ఉన్న 79 ఎకరాలు చిన్న చెరువును భూ బకాసురులు అన్యాక్రాంతం చేసి ప్లాట్లు వేసి విక్రయించారని ఇటువంటి భూకబ్జాదారులకు త్వరలోనే శిక్ష పడుతుందని హెచ్చరించారు.ఈ రెవిన్యూ సదస్సులో జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, తక్షణమే మూడు టీములతో చిన్న చెరువు సర్వే కు ఆదేశాలు ఇచ్చారు. పొదిలి దాహార్తి తీర్చడానికి త్వరలోనే దర్శి ఎన్ఎస్పి ట్యాంక్ నుండి పొదిలి పెద్ద చెరువుకునీటిని నింపడానికి టెండర్లు పిలుస్తామని అన్నారు.త్వరలోనే పొదిలి పట్టణమునకు బైపాస్ లైన్ మంజూరుకు ఎస్టిమేట్లు తయారుచేసి అది కూడా సాకారం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి,స్థానిక తహసీల్దారులు, అధికారులు తెలుగుదేశం నాయకులు, అర్జీదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మార్కాపురంలో అట్టహాసంగా జగనన్న జన్మదిన వేడుకలు

మొదటి పేజీ తరువాయి

కొనియాడారు. ఆయన మరోసారి సీఎం అవుతారు అని అన్నారు. కార్యక్రమంలో చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ లు ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు షంషీర్ ఆలీబేగ్, పియల్పి యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాట తప్పే రకం కాదు మన జగనన్న

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రంలో జరుగుతున్న విధ్వంసకాండ సామాన్య ప్రజలకు సైతం అర్థమవుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఏనాడు లేనివిధంగావైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి వారిని నిత్యం ఇబ్బందులకుగురి చేయటం అందుకు చట్టాలకు అతీతంగా కేసులు నమోదు చేయడం కేవలం ఐదు నెలల కాలంలోనే రాష్ట్ర ప్రజలకు అవగతం అయింది అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇలా హామీలపై ప్రశ్నిస్తున్న ప్రతి ఒక్కరిపై కేసులు నమోదు చేసుకుంటూపోతే భవిష్యత్తులో పోలీసు స్టేషన్లు మొత్తం పార్టీలకు అతీతంగా ప్రశ్నించిన ప్రతి ఒక్కరు స్టేషన్లో నింపుకునేలా కూటమి ప్రభుత్వం పరిపాలన చేస్తుందన్నారు. గతంలో మన ప్రభుత్వం మన నాయకుడు పాదయాత్ర నాడు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి చరిత్ర సృష్టించిన విషయాన్ని రాష్ట్ర ప్రజలంతా ప్రస్తుతం గుర్తు చేసుకుంటున్నారని ఆయన అన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో నిరంకుశ రాక్షస పాలన జరుగుతుందని ప్రజలు సైతం ఇటువంటి ప్రభుత్వానికి తాము మద్దతు తెలిపామా అంటూ ఆలోచనలో పడ్డారన్నారు. భవిష్యత్తు మనదే అని ఏ ఒక్కరు అధైర్య పడవలసిన పరిస్థితి లేదని అండగా జగనన్న ఉన్నారని రాష్ట్ర ప్రజల వెంట మేమున్నామంటూ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రగొండపాలెం ఎమ్మెల్యేహామీ ఇచ్చారు.ముందుగా పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి జగనన్న జన్మదినం సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వచ్ఛందంగా మహిళలకు భారీగా చీరలు పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వ వైద్యశాలలో బ్రెడ్లు పాలు పండ్లు చీరలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్, మండల కన్వీనర్ కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, సర్పంచి రామావత్ అరుణబాయి, రాష్ట్ర నాయకులు ఒంగోలు మూర్తి రెడ్డి, సూరె వెంకట రమేష్, మారం శ్రీనివాసరెడ్డి, సయ్యద్ జబీబుల్లా, ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, పుల్లలచెరువు మండల నాయకులు ఉమా మహేశ్వర రెడ్డి, త్రిపురాంతకం మండల నాయకులు ఆళ్ల ఆంజనేయ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దోర్నాలలో ఘనంగా మాజీ సి యం వై.యస్. జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



అగ్నిన్యూస్,పెద్దదోర్నాల(డిసెంబర్21):

ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు దోర్నాలలో వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను వైయస్సార్సీపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ముందుగా దివంగత నేత డా. వైయస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, భారీ పూలమాల ఘనంగా నివాళులర్పించారు.అనంతరం భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు.అలాగే ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పంపిన చీరలను నిరుపేద మహిళలకు అందజేశారు.తదుపరి స్థానిక ప్రభుత్వ వైద్యశాలలోరోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సి యం జగన్ జన్మదిన వేడుకలు

### - జన్మదిన సందర్భంగా పేదలకు అన్నదానం



అగ్ని న్యూస్,పొదిలి (డిసెంబర్ 21):

మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పొదిలి లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు, మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేదలకు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఆయనతో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జగన్ జన్మదిన వేడుకలలో పాల్గొని జై జగన్ అంటూ అభిమానులు హోరెత్తించారు.ఎన్డీఏ కూటమి ఇచ్చిన హామీలు నెరవేర్చేంత వరకు ప్రజల పక్షాన ఎల్లప్పుడూ అందుబాటులోనే ఉంటామని మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy





## ఘనంగా వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

అగ్నిన్యూస్,తర్లుపాడు(డిసెంబర్21):

మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామం లో గల బస్టాండ్ సెంటర్ లో మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు అధ్యక్షతన తర్లుపాడు మండల ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి ఆధ్వర్యంలో సర్పంచ్ పల్లెపోగు వరాలు పర్యవేక్షణ లో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటిగా దివంగత నేత రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలను పేదప్రజలకు అందించిన గొప్ప నేత జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో వైసిపి మండల నాయకులు సూరెడ్డి సుబ్బారెడ్డి, ఎక్కంటి రామిరెడ్డి, దేవిరెడ్డిరమేష్ రెడ్డి కోప్షన్ అక్బర్ వలి, తాటికొండ దాసయ్య,మందా కొండారెడ్డి, అబ్దుల్లా,దర్భాసుల మీరయ్య, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం లో క్లీన్ అండ్ గ్రీన్



అగ్నిన్యూస్,తర్లుపాడు(డిసెంబర్21):

మండల కేంద్రమైన తర్లుపాడు తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ యూ విజయ భాస్కర్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న పిచ్చి చెట్లను తర్లుపాడు మండల వి ఆర్ ఏ లు తొలగించారు. ఈ కార్యక్రమంలో తర్లుపాడు మండల వి ఆర్ ఏ లు షేక్ రసూల్, డి రఫీ,చల్లగాలి చెన్నయ్య, కిషోర్, కేశవ,రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## చీపురు పట్టిన శ్రీనివాస్

### - ఎంపీడీవో కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్

అగ్నిన్యూస్,మార్కాపురం(డిసెంబర్21):

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి మూడవ శనివారం ప్రతి మాసంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాఇఇంగా మార్కాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణను ఉద్యోఇులు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ చీపురు పట్టి చెత్త ను ఊడ్చారు. కార్యక్రమంలో టైపిస్ట్ రహిమాన్, జూనియర్ అసిస్టెంట్ రామసుబ్బారెడ్డి, ఏపీవో జీవరత్నం, ఈసి సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదు



### వీఆర్ఓ పై మండిపడ్డ శాసనసభ్యులు కందుల

అగ్నిన్యూస్,పొదిలి(డిసెంబర్21):

ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదని శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సులో వీఆర్వో పై శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మండిపడ్డారు. మండలంలోని అన్నవరం గ్రామంలో రెవెన్యూ సదస్సులో భూమి సమస్యపై అర్జీ స్వీకరించలేదని, భూ సమస్యపై వచ్చిన వారికి నిర్లక్ష్యంగా సమాధానం చెప్తే ఊరుకునే ప్రసక్తే లేదని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి హెచ్చరించారు.

## వాసవి విద్యానికేతన్ లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్



అగ్ని న్యూస్ మార్కాపురం డిసెంబర్ 21):

స్థానిక వాసవి విద్యానికేతన్ లో డైరెక్టర్ కె రంగయ్య ఆధ్వర్యంలో శనివారం మెగా ఫుడ్ ఫెస్టివల్ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ శర్వాణి, మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ రాధిక, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధినేత గోల్ల వరలక్ష్మి, వినోద్ హాస్పిటల్స్ డాక్టర్ వింధ్య వైష్ణవి, డాక్టర్ సుష్మ స్థానిక రెస్టారెంట్ల చెఫ్ లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ మెగా ఫుడ్ ఫెస్ట్ కు సుమారు 210 రకాల వంటకాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఇటువంటి ప్రదర్శనలు వలన విద్యార్థులకు ఆరోగ్యపరమైన పోషక విలువలు తెలుస్తాయని ఇంట్లో వండిన వంటలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం నేర్చుకుంటారని కరస్పాండెంట్ రంగయ్య తెలిపారు. ప్రదర్శనకు వచ్చిన వంటకాలలో టాప్ టెన్ వంటలను న్యాయ నిర్ణేతలు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సుమారు 600 మంది తల్లిదండ్రులు అతిథులుగా పాల్గొని ఇలాంటి కార్యక్రమం నిర్వహించినందుకు హర్షం వ్యక్తం చేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



అగ్నిన్యూస్,పెద్దారవీడు(డిసెంబర్21):

వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు గ్రామం లో ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కేట్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్, పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త, వైయస్ఆర్‌సీపీ ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సౌజన్యంతో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చలమారెడ్డి , మండల కో ఆప్షన్ నెంబర్ షేక్ బుజ్జి, మండల పార్టీ ఉపాధ్యక్షులు వజ్రాల ఆది రెడ్డి, వైసిపి నాయకులు మెట్టు నాగార్జున రెడ్డి, రేలా రమణారెడ్డి, నరాల రామచంద్ర యాదవ్, మండల యూత్ అధ్యక్షులు దుగ్గెం దినేష్, సోషల్ మీడియా కన్వీనర్ శౌంరి నాగార్జున రెడ్డి, కంచర్ల సుబ్బయ్య, మూల సత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జడ్ పి బాలుర పాఠశాలలో ఘనంగా ధ్యాన దినోత్సవం



అగ్నిన్యూస్,మార్కాపురం(డిసెంబర్21):

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐక్యరాజ్యసమితి చే డిసెంబర్ 21న అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం ను పాఠశాల హెచ్ఎం మునగాల చంద్రశేఖర్ రెడ్డి హార్ట్ ఫుల్ నెస్ ఇనిస్టిట్యూట్ వారు సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఉపాధ్యాయులకు ప్రాణాయామం, హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన పద్ధతులను తెలిపి జ్ఞానము అనుభూతిని కలిగించారు కార్యక్రమంలో ఎంఈఓ 2 శార్వాణి మాట్లాడుతూ ధ్యానం ఒత్తిడిని తగ్గిస్తుందని ఆలోచనలను శ్రేష్ఠత వైపు నడిపిస్తుందని తెలిపారు. ధ్యానము కుసుమ ట్యాంక్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో కునాల్ ట్యాంక్, ఆనంద్ రమాదేవిలు పాల్గొని ధ్యాన విశిష్టతను తెలియజేశారు.

## ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## దివ్యాంగులు ప్రత్యేక నైపుణ్యాన్ని కలిగి ఉంటారు



అగ్నిన్యూస్,మార్కాపురం(డిసెంబర్21):

దివ్యాంగులు మానసికంగా శారీరకంగా అంగవైకల్యం తో ఉన్నప్పటికీ వారిలో ప్రత్యేక నైపుణ్యాన్ని కలిగి ఉంటారని పాస్టర్ రాజు అన్నారు. స్థానిక జవహర్ నగర్ కాలనీలో ఉన్న మానసిక వికలాంగుల సంస్థ స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ ప్రిన్సిపల్ షేక్ జహీదా భాను ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలుశనివారం నిర్వహించారు.ముఖ్య అతిథులుగా పాస్టర్ రాజు హాజరై సందేశం ఇస్తూ మానవుల పాపపరిహారార్థమై ఈ లోకంలో ఏసుక్రీస్తు జన్మించారని అన్నారు.కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్ మాట్లాడుతూ మానసిక వికలాంగుల ఆలనా పాలనా చూస్తూ వారికి విద్యాబుద్ధులు నేర్పటం అనేది టీచర్లది గొప్ప విషయమని అన్నారు.పలువురు క్రిస్మస్ పండుగ ప్రత్యేకత గురించి వివరించారు . సిడిపిఓ రమీజా భాను, ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ పాల్ మాట్లాడుతూ పిల్లలలో పోటీతత్వాన్ని పెంచి నైపుణ్యత సాధించేలా ప్రోత్సహించాలన్నారు.అనంతరం విద్యార్థులు చేసిన నాట్య ప్రదర్శనలు ,నాటికలు ,క్రిస్మస్ తాత వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం క్రిస్మస్ కేకు ను కట్ చేసి అందరికీ క్రిస్మస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కేకులు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహబూబ్ బాషా ,విలేకరి కేజీ ప్రకాష్ ,కందుల హరిత , కందుల శివాని ,పాస్టర్ రాజు కుటుంబ సభ్యులు సొసైటీలో పనిచేస్తున్న ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

## కమలా కాన్సెప్ట్ స్కూల్ లో గణిత శాస్త్ర దినోత్సవం



అగ్నిన్యూస్,మార్కాపురం(డిసెంబర్21):

స్థానిక కమలా కాన్సెప్ట్ స్కూల్ లో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినం అయిన మాథ్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన పాఠశాలలో టాలెంట్ టెస్ట్, క్విజ్, మ్యాచ్ ఎగ్జిబిషన్ లో విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. పెద్ద పుల్లయ్య మాట్లాడుతూ ఈ సందర్భంగా నిర్వహించిన మ్యాచ్ ఎగ్జిబిషన్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో పాల్గొని తమ విలువైన ఉత్తేజమైన సందేహాలను విద్యార్థులకు అందించారు. అలాగే నిత్యజీవితంలో గణితం కు గల ప్రాముఖ్యతను వివరించారు. ఎం.పెద్ద పుల్లయ్య మాట్లాడుతూ రామానుజన్ జీవితంలో ఏ విధంగా విజయం సాధించారో అలాగే విద్యార్థులు అందరూ కూడా విజయం సాధించాలని తెలిపారు. అలాగే పాఠశాల వైస్ ప్రెసిడెంట్ పి పవన్ కుమార్ మాట్లాడుతూ గణితంలో ప్రావీణ్యం సాధించడం ద్వారా అన్ని శాస్త్రాలలో ప్రావీణ సాధించవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన టాలెంట్ టెస్ట్, క్విజ్ మ్యాచ్ ఎగ్జిబిషన్లో మంచి ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. చివరగా విద్యార్థులందరికీ మిఠాయి పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల మాథ్స్ ఉపాధ్యాయులు అందరూ పాల్గొని ఈ ప్రోగ్రాంలో విజయవంతంగా ముందుకు నడిపించారు.

## ద్విచక్ర వాహనదారులు బాధ్యతగా మెలగాలి

### గిద్దలూరులో హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం



అగ్నిన్యూస్,గిద్దలూరు(డిసెంబర్21):

గిద్దలూరు లో శనివారం పోలీసులు వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణం లో ముందుగా బైక్ ర్యాలీ, అనంతరం రాచర్ల గేట్ సెంటర్ లో మానవహారం నిర్వహించారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం వల్ల ఉపయోగాలు హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల కలుగు అనర్థాలను సీఐ సురేష్ ప్రజలకు వివరించి చెప్పారు.ద్విచక్ర వాహనం నడిపే వారు తమ కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని బాధ్యతగా మెలగాలన్నారు.ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని బాధ్యతగా వ్యవహరించాలన్నారు.అలా ధరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఇప్పటికే ఆదేశించి నట్లుగా సీఐ తెలిపారు. జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టామని సీఐ సురేష్ ప్రజలకు వెల్లడించారు. ఈ ర్యాలీలో పోలీసు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## పొదిలిలో అట్టహాసంగా

## జగనన్న జన్మదిన వేడుకలు



అగ్నిన్యూస్,పొదిలి(డిసెంబర్21):

మాజీ ముఖ్యమంత్రి,పేద ప్రజల ఆత్మ బంధువు సంక్షేమ పథకాల సృష్టికర్త వై ఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పొదిలి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమన్వయ కర్త,మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానుల నడుమ కేక్ కట్ చేసి భోజనాలు ఏర్పాటు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తదితర నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.



# జగనన్న వెంటే నా పయనం

## ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్21):

రాష్ట్ర అభివృద్ధి కోసం అనుక్షణం కృషి చేస్తూ ప్రజల సమస్యలు పరిష్కారానికి సంక్షేమ పథకాలు అమలు చేసిన జగనన్న వెంటే ఆయన తమ్ముడిగా నా పయనమని మీ పయనం ఎలా అంటూ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ అనంతరం రాష్ట్ర అభివృద్ధి సుపరిచిత పాలన అది జగనన్నకు మాత్రమే సాధ్యమైంది అన్నారు.భవిష్యత్తులో రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే అది కేవలం జగనన్నకు మాత్రమే సాధ్యమన్న రీతిలో పరిపాలన కొనసాగిందన్నారు. పేదల ఆదరాభిమానాలను చూరగొని చరిత్రలో నిలిచిన వ్యక్తి జగనన్న అన్నారు. ఆయన చేపట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తూనే మరో రకంగా ప్రస్తుత అధికార ప్రభుత్వం దళారీ ప్రభుత్వంగా నిలిచిందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు సైతం ఇటువంటి ప్రభుత్వానికి తాము ఎందుకు మద్దతు ఇచ్చామా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితి నెలకొని ఉందన్నారు. వైయస్సార్సీపి నియోజకవర్గ ప్రజల సమస్యల పై కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.అధికార ప్రభుత్వం ద్వారా ఇచ్చిన ప్రతి హామీ అమలయ్యేలా పోరాటాలు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అడ్డగోలు హామీలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం గడిచిన ఆరు నెలలుగా రూపాయి కూడా ఇవ్వకుండా రైతాంగాన్ని నిట్ట నిలువునా మోసం చేసిందన్నారు. ఇచ్చిన హామీలను విస్మరించడంతోనే కూటమి ప్రభుత్వానికి రైతాంగం పై ఎటువంటి ఆపేక్ష ఉందో అర్థమవుతుందన్నారు. అందుకే ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ జగన్ అన్న పిలుపుమేరకు రైతాంగ సమస్యలపై వినతి పత్రం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలను పెంచబోమని అధికారం చేపట్టిన ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే చార్జీల పేరిట 17 వేల కోట్ల రుణ భారాన్ని మోపిందని అన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీలకు సంబంధించి 200 యూనిట్లకు లోబడి ఉచిత విద్యుత్కు సైతం మంగళం పాడిందని ఆయన ఎద్దేవా చేశారు. అందుకే ఈనెల 27న పెరిగిన విద్యుత్ చార్జీలపై జగనన్న పిలుపుమేరకు రైతాంగం, ప్రజల అవసరార్థమై సబ్ స్టేషన్ల ముట్టడి కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇక ఉచిత ఇసుక విధానం పరిశీలిస్తే ఉచితంగా ఇసుకను పంపిణీ చేస్తామంటే అధికారం చేపట్టిన ప్రభుత్వం విచ్చలవిడిగా బరితెగించి పోలీసుల ప్రోద్భలంతో కూటమి నాయకుల అనుచరులతో ఇసుక వ్యాపారాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై కేసులు నమోదు చేయిస్తూ టన్నుకు 1200 నుండి 1500 వసూలు చేస్తున్నారన్నారు. అసలు టెండర్ ప్రక్రియ లేకుండా ఇసుక అమ్మకాలు బ్లాక్ మార్కెటింగ్ ద్వారా అమ్మకాలు చేపడుతున్నారని ఆయన ప్రశ్నించారు.ముఖ్యంగా పశ్చిమ ప్రాంత ప్రజల వర ప్రసాదిని అయినా వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి ఆర్ఆర్ ప్యాకేజీ కింద కేవలం 300 కోట్లు మాత్రమే కేటాయించారని అలాగే నీటి నిల్వలకై మరికొంత 1150 కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.నియోజకవర్గ కేంద్రం నుండి పాదయాత్ర చేపట్టి ప్రభుత్వ పనితీరును ఎండగడతామని ఆయన హెచ్చరించారు ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో సైతం తాండవ మాడుతుందని ప్రజల సమస్యలకి ప్రశ్నించడానికి వారి సమస్యలను మన సమస్యలుగా భావించి పోరాటాలు చేయడానికి ప్రతి ఒక్కరం ఒక జగనన్న వలె మారుదామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కారానికి ముందు తాను ఉంటానని అంతా కలిసికట్టుగా పోరాడుదాం అని మరోమారు జగనన్నను ముఖ్యమంత్రిగాచేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐదు మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రతీ శనివారం దివ్యాంగ విద్యార్థులకు హోమ్ బేస్డ్ విద్య అందాలి



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(డిసెంబర్21):

యర్రగొండపాలెం మండలం చిన్న బోయలపల్లి గ్రామానికి చెందిన నారాయణ కుమారుడు శివరామ కృష్ణా, యం నారాయణ కుమారుడు ధనుంజయ్ ఇళ్ళకు విలీన విద్య ఉపాధ్యాయులు చెన్నకేశవులు తో కలసి యం ఈ ఓ ఆంజనేయులు సందర్శించారు. అయన మట్లాడుతూ ప్రతి శనివారం ఇంటికి పరిమితమైన దివ్యంగులను కలసి వారి కి వారి తల్లిదండ్రులకు విలీన విద్య అందేలా చూడాలనీ సంబంధిత టీచర్లను ఆదేశించారు. ఆ విద్యార్థులు ప్రతి మంగళ వారం జరిగే ఫిజియో థెరపీ క్యాంపుకు హాజరు అయ్యేలా చూడాలన్నారు. ఇంటి వద్దనే వారి పనులు వారు చేసుకునేలా తల్లిదండ్రులకు తర్ఫీదు ఇవ్వాలి. దగ్గరలో ఉన్న పాఠశాలకు వారు వెళ్ళేలా,వారికి అందవలసిన ప్రభుత్వ పథకాలు అందుకునే విధంగా తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు సూచించాలని కోరారు. యం ఈ ఓ మల్లు నాయక్ మాట్లాడుతూ వై పాలెం యు పి స్కూల్ నందు గల భవితా సెంటర్ ను తల్లితండ్రులు ఉపయోగించుకోవాలని కోరారు.అనంతరం ఎంపీపీఎస్ చిన్న బోయలపల్లి పెద్ద బోయలపల్లి పాఠశాలలు విజిట్ చేసి మధ్యాహ్నం భోజనం, విద్యార్థుల సామర్థ్యాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో హెచ్ యం నాగరాజు, ఉపాధ్యాయులు ప్రసాదు, శ్రీకాంత్ కోటేశ్వర రావు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (డిసెంబర్ 21):

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన వీఆర్వోల సంఘ అధ్యక్షులు ఎల్లయ్య తెలిపారు. మండలంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నూతన వీఆర్వోల సంఘ అధ్యక్ష ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ అధ్యక్షులుగా మండల వీఆర్వోలు ఎంపిక చేసుకున్నారు ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ  మండలంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరి సమస్యలను తాను పరిష్కరించడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నూతన అధ్యక్షులుగా ఎల్లయ్య ఎంపిక కాగా ఉపాధ్యక్షులుగా కే రాంబాబు  ప్రధాన కార్యదర్శిగా కె ఓబయ్య కోశాధికారిగా ఎం చంద్రశేఖర్ సంయుక్త కార్యదర్శిగా బి డేవిడ్ తదితరులు ఎంపికయ్యారు.గ్రామ రెవెన్యూ మండల రెవెన్యూ అధికారుల సమస్యలపై పోరాటం చేస్తామని ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన కమిటీని పలువురు అభినందించారు

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం



# రామ్‌గోపాల్ వర్మకు షాక్...!

## - 15 రోజుల్లోపు వడ్డీతో సహా కట్టాలంటూ లీగల్ నోటీసులు



(అగ్ని ప్రతినిధి, అమరావతి)

దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు ఏపీ ఫైబర్ నెట్ షాక్ ఇచ్చింది.రామ్‌గోపాల్ వర్మ దర్శకత్వం వహించిన వ్యూహం సినిమాకు లీగల్ నోటీసులు పంపింది. ఏపీ ఫైబర్ నెట్.. వ్యూహం సినిమాకు రూ.2.15 కోట్లు ఒప్పందం చేసుకుని..1.15 కోట్లు చెల్లించారని ఫైబర్ నెట్ తెలిపింది. వ్యూస్ ప్రకారం డబ్బులు చెల్లించేలా గతంలో ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడించింది. అయితే వ్యూహం సినిమాకు కేవలం 1863 వ్యూస్ మాత్రమే ఉన్నాయన్న ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్.. ఈ లెక్కన ఒక్కో వ్యూకు రూ.11 వేలు చొప్పున చెల్లించారని పేర్కొంది. వ్యూహం సినిమాకు వ్యూస్ లేకున్నా ఫైబర్ నెట్ నుంచి కోటీ 15 లక్షల వరకూ అనుచిత లబ్ధి పొందారని.. దీనిపై వివరణ కోరుతూ వ్యూహం సినిమాకు లీగల్ నోటీస్ ఇచ్చినట్లు ఏపీ ఫైబర్ నెట్ ఓ ప్రకటనలో తెలిపింది.

మరోవైపు ఈ విషయమై ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ ఛైర్మన్ జీవీ రెడ్డి ఇటీవల విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఏపీ ఫైబర్‌నెట్ ద్వారా వ్యూహం సినిమా చూసినందుకు ఒక్కో వ్యూకు రూ.11 వేలు చెల్లించారన్న జీవీ రెడ్డి.. మొత్తం రూ.2.10 కోట్లు ఫైబర్‌నెట్ బ్యాంకు అకౌంట్ నుంచి ఆర్జీవీ ఆర్వీ సంస్థ బ్యాంకు ఖాతాలోకి వెళ్లాయని ఆరోపించారు ఏపీ ఫైబర్‌నెట్ ఛానల్‌లో వ్యూహం సినిమాను కేవలం 1,863 మంది మాత్రమే చూశారని..ఒప్పందం ప్రకారం ఒక్కో వ్యూకు రూ.100ల చొప్పున చెల్లించాల్సి ఉందన్నారు. కానీ ఏకంగా 11 వేల చొప్పున చెల్లించినట్లు తెలిపారు. ఆర్జీవీ ఆర్వీ సంస్థకు రూ.2 లక్షలు రావాల్సి ఉంటే.. రూ.2 కోట్లకుపైగా చెల్లించారని ఆరోపించారు. ఏపీ ఫైబర్ నెట్‌లో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరుపుతామని స్పష్టం చేశారు.తాజాగా వ్యూహం సినిమాకు ఏపీ ఫైబర్ నెట్ నుంచి లీగల్ నోటీసులు పంపించారు.







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)